ఆంధ్రమహిళ

ఏకైక మహిళాభ్యుదయ మాస పత్రిక

VOL: XVIII ANDHRA MAHILA JULY 1962 No. 7

ఆంధ్ర మహిళ

ఏకైక మహిళాభ్యుదయ

మాస పత్రిక

శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్
వ్యవస్థాపకురాలు

విషయ సూచిక

ఆంధ్రమహిళ

వ్యవస్థాపకురాలు : దుర్గాబాయి దేశ్‌ముఖ్

సంపుటి 18 :: జూలై 1962 :: సంచిక 7

స్వవిషయం

ఆంధ్రమహిళాసభ రజతోత్సవాలు మే 27, 28, 29 తేదీలలో విజయవంతంగా జరిగినాయి. ఈ రజతోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్రపతి రాధాకృష్ణన్ సందేశమూ, శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ ప్రారంభోపన్యాసమూ, కేంద్రమంత్రులు డాక్టర్ సుబ్బరాయన్, డాక్టర్ సుశీలా నయ్యర్, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ సభలను ప్రారంభించారు. ఇంకా శ్రీ [illegible] శ్రీ విష్ణురామ్ మేధీ, శ్రీ [illegible], శ్రీ [illegible], వీరి ఉపన్యాసాలు ముఖ్యంగా ప్రముఖులు ఈ రజతోత్సవాలలో పాల్గొని సభలకు నిండుదనం చేకూర్చారు. ఈ మూడు రోజులలో ప్రదర్శించిన నాటికలు, [illegible], కవితలు ముఖ్యంగా వారి విశిష్టతను చాటి ఈ రజతోత్సవ ప్రత్యేకతను చాటాయి. ఈ సభలు అంత విజయవంతంగా జరిగేటట్లు చేసిన అనేక మంది [illegible] ప్రతినిధులు [illegible] సోదర సోదరీమణులకూ, అడిగినంతనే విరాళాలిచ్చి ఆర్థిక సహాయం చేసిన దాతలకూ, ఆంధ్రమహిళా సభ తరఫున మా కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. ఈ రజతోత్సవ సభలు ఇంత జయప్రదంగా నిర్వహింపబడటానికి ముఖ్యకారకులు, ఈ ఉత్సవాలకై రాత్రింబగళ్లు శ్రమించిన వందలాది సోదర సోదరీమణులు.

ఈ సందర్భంలో ఆంధ్ర మహిళ పత్రిక తరఫున ఒక వినతి. ఈ పత్రికా కార్యాలయం ఆంధ్ర రాజధాని హైదరాబాదుకి మార్చనున్నామని ఈ మధ్య ప్రకటిస్తూ వచ్చాము. కాని ప్రస్తుతానికి ఆ మార్పుని విరమించుకున్నాము. ఆంధ్రమహిళ ఇదివరకు మల్లేనే తన జన్మస్థానమైన మైలాపూర్ నుంచే వెలువడుతుంది. రచయితలూ, చందాదారులూ, పాఠకులూ ఈ విషయాన్ని గమనించ ప్రార్థన.

మాలతీ చందూర్

గౌరవ సంపాదకురాలు

ఆంధ్ర మహిళా సభ

రజతోత్సవములు - శుభాకాంక్షలు

ఆంధ్ర మహిళాసభ మహోజ్వలమైన అభ్యుదయపరంపరలతో జేగీయమానంగా రజితోత్సవములు జరుపుకున్నందుకు అత్యంతమూ ఆనందంతో విజయాభివందనములు సమర్పిస్తున్నాము. ఆంధ్ర మహిళాసభ ఒక విశిష్టమైన మహాసంస్థ. సంస్థాపకులు శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఒకవిశిష్టమైన మహావ్యక్తి. భారతజాతిమహోదయానికి స్త్రీల అభ్యుదయము ప్రధానముగా భావించి 25 సం. క్రితం మద్రాసునగరంలో శ్రీమతి దుర్గాబాయి గారిచే నెలకొల్పబడిన ఆంధ్ర మహిళాసభ, "ఇంతింతై మరియింతయై — బ్రహ్మాండాంత సంవర్ధియై" అన్నట్లు శాఖోపశాఖలతో ప్రవర్ధమానమై, కల్పతరువువలె విస్తరించి నేడు రజితోత్సవాలు — జరుపుకున్నదంటే సంతోషంతో ఉప్పొంగని వారుండరు. ఈ మహోన్నతమైన అభివృద్ధికి సర్వశక్తుల కృషిచేసిన శ్రీ దుర్గాబాయిగారితో పాటు సర్వవిధాల తోడ్పడిన కార్యకర్తలు, సదాస్యులు, అభిమానులు అందరూ అభినందనీయులు.

ఆంధ్ర మహిళాసభ, విద్యాలయం, పారిశ్రామిక శాఖ వసతిగృహము,. ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్, ఆంధ్ర మహిళాసభ నర్సింగ్‌హోము, ఆస్పత్రి, ఆక్జిలరీ నర్సుల శిక్షణకేంద్రం, ఆంధ్ర మహిళపత్రిక, ఆంధ్ర మహిళ ముద్రణాలయం ఇన్ని ఉపసంస్థలతో విలసిల్లే దివ్యసంస్థ ఆంధ్ర మహిళాసభ. ఆంధ్ర మహిళాసభ కొన్ని వేల మందికి బ్రతుకు తెరువులు కల్పించి జీవనదానం చేసింది. ఆంధ్ర మహిళాసభ వేలకొలది స్త్రీలకు విద్యాప్రదానం చేసి స్వయంశక్తి సమన్వితులను స్వతంత్ర్య సామర్థ్యులకలవారినిగా చేసింది.

సంయుక్త చెన్నరాజధానిలో సంస్థాపింప బడిన ఆంధ్రమహిళాసభ, సువిశాలమై ఆంధ్రప్రదేశ రాజధానీ నగరం హైదరాబాదులో విస్తృతి ప్రాతిప్రగమై, వివిధశాఖలుగల మరియొక మహోన్నత సంస్థ ఆంధ్ర మహిళాసభగా ప్రాదుర్భవించి, అత్యంత శీఘ్రగమనంతో పురోగమిస్తూ ఆంధ్ర ప్రభుత్వ మిచ్చిన విశాలమైన భూమిలో లక్షలు విలువచేయు శాశ్వత భవనాలు నిర్మించుకొనుచుండుట మరియొక విశేషము. ఈమహా సంస్థలు అనన్యప్రతిభాశాలి, త్యాగశీల అయిన శ్రీమతి దుర్గాబాయిదేశ్‌ముఖ్ కీర్తికి స్ఫూర్తికి ప్రతిబింబాలు. ఆంధ్రమహిళల ఆదర్శాలకు, భారత మహిళల మహోదయానికి స్మృతిచిహ్నాలు.

ఏ సంకల్పంచేసినా, ఏ ప్రణాళిక వేసినా, ఏ పథకం రూపొందించినా అందులో ఒక ప్రత్యేకత, విశిష్టత ఉంటుంది. ఆమె అధ్యక్షతను ఏర్పడిన కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ ఆసేతుహిమాచలం యావద్భారతదేశంలోను ఒక ప్రత్యేక స్థానం గడించుకున్నది. మధ్యతరగతి స్త్రీలకు, బాలికలకు, శిశుసంక్షేమానికి ఆ సంస్థ ఎంతో సహాయంచేసింది. పల్లెసీమలలో లక్షల మంది స్త్రీలకు విద్యావిజ్ఞానాలు ప్రసాదించింది. ఆరోగ్య వైద్య సౌకర్యాలు చేకూర్చింది. అనేక స్వచ్ఛంద సేవా సంస్థలకు కోట్లకొలది ద్రవ్యం భూరివిరాళాలు గ్రాంట్లు యిచ్చింది. శ్రీమతి దుర్గాబాయిగారికి ఆంధ్రమహిళాసభ, సెంట్రల్‌సోషల్ వెల్ఫేర్‌బోర్డు రెండూ రెండు కన్నులుగా రూపొందాయి. మానవసేవ, మహిళాభ్యుదయము ఆమె జీవితలక్ష్యాలు. తొలుతనుండి ఈ మహాసంస్థలకు వివిధరంగాలలో చేదోడువాదోడుగా ఉంటూ మహత్తరమైన ఈ అభ్యుదయాన్ని సాధించుటకు సర్వదా తోడ్పడిన శ్రీయుతులు వి.వి.వి. నారాయణరావు, తిమ్మాబాయి దంపతులు, శ్రీమతి ఎ. సి. కృష్ణారావు. శ్రీ జమునా బాయి, శ్రీమతి లక్ష్మీపార్వతి ప్రభృతులకు ఈ శుభ తరుణంలో మా ధన్యవాదాలు. విశేషించి ఈ మహోదయానికి కారణభూతులలో ముఖ్యులైన మహామనీషి డాక్టరు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ సర్వదావంద్యులు.

భారత స్వాతంత్ర్యోద్యమంలో ఆందాచేపట్టి నిల్చిన వీరయోధ శ్రీమతి దుర్గాబాయి, స్వతంత్ర భారతవీరనారీమణిగా, ఆంధ్రమహిళాసభ వ్యవస్థాపకురాలుగా, రాజ్యాంగపరిషత్ సభ్యురాలుగా, ప్లానింగ్ కమిషన్ మెంబరుగా, సుప్రీముకోర్టు న్యాయవాదిగా, కేంద్ర సాంఘిక సంక్షేమసంస్థ అధినేతగా, జాతీయ స్త్రీ విద్యా మండలి నిర్మాతగా, విశేషించి అగ్రశ్రేణి దేశనాయకురాలుగా, స్వచ్ఛంద సేవకురాలుగా విలసిల్లే శ్రీమతి దుర్గాబాయిదేశ్‌ముఖ్‌కు అంతగా భేదంలేదు.

ఆంధ్ర మహిళాసభ రజితోత్సవాలు ఇతోధికమైన మహత్తరవిజయాలు, ఇవి స్వర్ణోత్సవాలకు, వజ్రోత్సవాలకు నాందిరాగలవని, ఆంధ్రమహిళాసభ కార్యక్షేత్రాలు ఇంకాఇంకా బృహత్తరమై దేదీప్యంగా ప్రవర్ధమానం కాగలవని అభిలషిస్తున్నాము. ఆంధ్ర మహిళా సభకు, సూత్రధారుల శ్రీ దేశ్‌ముఖ్ దంపతులకు ఇవే మాసౌహార్ద్ర శుభాకాంక్షలు, మంగళ నీరాజనాలు,




రజతోత్సవ చిత్రాలు


రాష్ట్రపతి పదవి స్వీకారానంతరం తొలిసారిగా మద్రాసు విచ్చేసి ఆంధ్రమహిళా సభ రజతోత్సవాలకి ప్రారంభోత్సవం జరిపిన రాధాకృష్ణ పండితులు.

విద్యారంగంలోనూ, కార్యరంగంలోనూ ఒకరి కొకరు తీసిపోని దేశముఖ్ దంపతులు.






రజతోత్సవ సంస్థప్రకటనకు ప్రార్థనగీతం పాడుతున్న శ్రీమతి సత్యవతి—కళాకారిణి బృందం.




రాష్ట్రపతికి, సభ వారికి, స్వాగతం చెబుతున్న శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్.
వేదికపై రాష్ట్రపతి, శ్రీయుతులు: కామరాజ్, రాజాజీ, మెహదీ ప్రభృతులు.



చేతిపనుల వస్తు ప్రదర్శనకి ప్రారంభోత్సవం చేసిన శ్రీమతి కమలాదేవి చటోపాధ్యాయ మున్నగువారు.



ఆంధ్రమహిళ సభ రజతోత్సవ సందర్భాన, పదునాలుగు భారతీయ భాషలలోని స్త్రీ రచయితల గ్రంథ ప్రదర్శన జరిగింది. ఆ ప్రదర్శనలో తెలుగు పుస్తకాలని వీక్షిస్తున్న రాష్ట్రపతి.



అడయారులోని ఇంటర్నేషనల్ టూరిస్టు హాస్టలుకి శంకుస్థాపన చేసిన మహారాష్ట్ర గవర్నర్
డాక్టరు సుబ్బరాయన్



ఆంధ్రమహిళ సభ రజితోత్సవ సందర్భాన ఏర్పరిచిన రచయిత్రుల సమ్మేళనంలో
పాల్గొన్న కొందరు రచయిత్రులు.

వినతి

ఆంధ్రమహిళ పత్రికలో ప్రచురణార్థం— కథలూ, వ్యాసాలు, నవలలు, నాటికలూ మొదలైనవి కావాలి. వ్యాసాలు స్త్రీ సమస్యలకూ, స్త్రీ జీవితానికి సంబంధించినవై వుండాలి. ఆంధ్రమహిళ స్త్రీ రచనలకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తుంది. ఈనాడు ఆంధ్రదేశంలో అసంఖ్యాక స్త్రీ రచయితలు వున్నారు. వారు ఆంధ్రమహిళకు తమ అమూల్య రచనలు పంపి మా పత్రిక విజయానికి తోడ్పడగలరని ఆశిస్తున్నాము. రచనలు ఈదిగువ ఎడ్రసుకి పంప ప్రార్థన.

ఎడిటర్ :

ఆంధ్ర మహిళ,

7-ఎ, రోజిరీ చర్చిరోడ్, శాన్‌థోమ్, మద్రాసు-4.

కుమారి గీత

కుమారి భగవాన్ గీత ఆధునిక యువ చిత్రకారిణుల కోవకి చెందినది. ఈమె మద్రాసు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్‌లో చిత్రకళాభ్యాసం చేశారు. ఈ కళాశాలనుంచి ప్రథమశ్రేణిలో పట్టభద్రులయ్యారు.

ప్రస్తుతం త్యాగరాయనగరంలోని విద్యోదయా బాలికోన్నత పాఠశాలలో చిత్రకళోపాధ్యాయినిగావున్నారు. ప్రకృతి చిత్రాలని ఆయిల్ కలర్స్‌లో చిత్రించడంలో ఈమె దిట్ట. వర్ణచిత్రణలో యీమె చాలా నేర్పుని సంపాయించారు. విండో డిస్‌ప్లేలోనూ, యింటీరియర్ డికరేషన్‌లోనూ ఈమె ప్రత్యేక కృషి సలిపారు.

భాష - సంస్కృతము

శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మ

భగవంతుడు సృష్టించిన ఈ అనంతకోటి జీవరాశిలో పరస్పర మనోభావములను వాగ్రూపముగా తెలిసికొను భాగ్యమును మానవునికొకనికి మాత్రమే భగవంతుడు ప్రసాదించినాడు, ఒకరి నొకరు ఈ విధముగా తెలిసుకొనుటకుచేయు ఉచ్చారణ శబ్దమునే భాష అనబడుచున్నది. అనంతమైన ఈ భావలలో వాగ్రూపముగాను లిఖిత రూపముగాను తెలుపుటకు తెలిసికొను నవకాశమే భాషకు కలదో అదియే సమగ్రమైన భాష. ఈ భాషద్వారా ఎవరు తమ మత సంఘ రాజకీయ నైతిక కళాసాహిత్య విజ్ఞానములనువికాస మొందించుకొని స్వీయ జాత్యభ్యుదయమునకు దోహద చేయబడుటనే సంస్కృతి విలువలను పెంపొందించుకొనుటని చెప్పవచ్చు ననుకుంటా. ప్రాచీనమైన మన ఆంధ్రభాష సమగ్రమైనది. పూర్తియైన అక్షరములు కలిగి అన్ని ధ్వనులను చక్కగా పలుకు నవకాశము గలిగి లలితము, సుందరము, అను పేరును గడించుకొన్న భాష.

పురాతనమైన సాంప్రదాయములను అధునాతనమైన సంస్కారములతో సమన్వయించుకొని ముందడుగు వేయడమే సంస్కృతి విలువలు పెంచడం—

సంస్కృతి అనేది అనేక విధములుగా ఉన్నది. సర్వత్రా ఈ సంస్కృతులు కూడుతూ ఉండడం సహజం

మత విధమైన సంస్కృతి
సంఘ విషయమైన సంస్కృతి
నైతికమైన సంస్కృతి
విద్యా విషయకమైన సంస్కృతి
కళా విషయకమైన సంస్కృతి
వైజ్ఞానికమైన సంస్కృతి
సాహిత్య విషయకమైన సంస్కృతి
నైతికమైన సంస్కృతి
వేష భాషలలో సంస్కృతి
జాతికి ఒక తీరు ఉంటుంది
దేశానికి ఒక తీరు ఉంటుంది
మతానికి ఒక తీరు ఉంటుంది
మనిషికి గూడా ఒక తీరు ఉంటుంది
మనిషి ఎంత విజ్ఞానమైనా గడించవచ్చు
ఎన్ని దేశాల సంస్కృతినైనా అవగతం చేసుకోవచ్చును

కాని తన దేశమేదో తన మతమేదో తన భాషయేదో తన లక్ష్యమేదో విస్మరించరాదు.

తన బహుముఖమైన విజ్ఞానాన్ని అంతా తన సంస్కృతి విలువలను పెంచేదిగా ఉండాలె. మనుషులు తమభాషే కాక బహుభాషా వేత్తలు కావచ్చును. అది ఉపకరణ మాత్రంగానే ఉండాలె కాని తన భాషను విస్మరింపరాదు చిన్నబుచ్చరాదు అవకాశము చిక్కినప్పుడెల్ల ఆ భాషా వికాసానికి దోహదం చేయాలె.

నిన్న వచ్చాను- ఆంధ్ర మహిళా సభ రజతోత్సవము కాని నిన్నటి కార్యకలాపమంతా ఆంగ్ల భాషతో— అరవమైనా వినిపించింది కాని. ఆంధ్రం చెవిని పడలేదు- అంటే ఆంగ్లాన్ని ఉపకరణంగా తీసుకున్నారు. ఎందుకంటె అందరికీ తెలియగలందులకు సమస్తమైన విజ్ఞాన వికాసాలకు, భాష ముఖ్యమైన సాధనము.

ఒక భాష మాట్లాడే వారి సంస్కృతి, ఆ భాషలో ఉన్న ఉద్గ్రంధాలపై ఆధారపడి ఉంటుంది. ఆ ఉద్గ్రంథాల మన సంస్కృతి విలువను పెంపు చేస్తాయి.

పూర్వ పుణ్యవశమున మన తెనుగుభాష అతి సుందరమైనదిగా లలితమైనదిగా కీర్తికన్నది. మన సుసంస్కృతమైన భారతభాగవతాది రామాయణాది మహా ఇతిహాసాలు- మనుచరిత్ర వసుచరిత్ర కళా పూర్ణోదయము ఆముక్తమాల్యద పాండురంగ మహాత్మ్యమాది మహాప్రబంధాలు మనకు ఉన్నాయి. అవిమన సంస్కృతి విలువలను సహస్రముఖాల చాటుతూ ఉన్నాయి. ఇప్పుడు మనము చేయవలసిన పని ఇల్లా అనేకటి సంస్కృతిని మరువకపోవడం ఇప్పుడు మనం చేసే కృషి ఆ క్రొత్తవానికి దోహదమిచ్చేట్లు చూడడం. ధన్యాత్మకంగా మన సంస్కృతి విలువలు పొప్పించుకోవడము. రచయిత అయిన ప్రతి తెనుగు బిడ్డ సంస్కృతి పరత్వంగల ప్రతి తెనుగు బిడ్డ కర్తవ్యం యిది.

మనమిట్లా చేస్తున్నామా? మనలో మనం ఆలోచించుకొని ఆ కర్తవ్య పాలనకు పూనుకోవాలె. ఈ సదస్సు విషయమైన లేఖ నాకు సకాలానికి అందలేదు 2 రోజులు కలదనగా వచ్చింది. నాకు కన్నులు జబ్బిచ్చినవి, పైగా కంటిక్రింద రెప్పమీద కురుపు వేసింగి

అందువల్ల ఆ కొద్ది సమయంలో ఏమీ వ్రాయలేక పోయినాను. అసలు ఆ విషయమేమిటో ఎవరివల్లనైనా తెలుసుకుందామంటే విడమర్చి చెప్పేవాళ్లు కనిపించలేదు— ఈ విషయం గహనమైనది. నాకు గల్గిన అవకాశం చాలా స్వల్పం లోపాలుంటే విజ్ఞులు క్షమించాలి.

సాహిత్యము - సంస్కృతి

శ్రీమతి న్యాయపతి కామేశ్వరి

ఒక దేశముయొక్క నాగరికత, సంస్కృతి తెలుసుకోవాలంటే, ఆదేశములోని సారస్వతం మనం చదివితీరాలి. సారస్వతం దేశసంస్కృతికి అద్దంపంటిది. ఒక్కొక్క దేశచరిత్రలో సాంఘికంగాను, రాజకీయంగాను, వెలుగునీడలను మనం చూస్తున్నాం. దానినిబట్టి ఆదేశపు సారస్వతములోకూడా యీవెలుగునీడలు ప్రతిబింబిస్తున్నాయి. అయితే ఇప్పుడు, దేశసంస్కృతికి మంచిసారస్వతము అవసరమా? లేక మంచిసారస్వతానికి దేశసంస్కృతి అవసరమా అన్నవిషయం ఆలోచిస్తే, రెంటికిరెండూ అవసరమే అనిపిస్తుంది. రెండింటికి అవినాభావసంబంధంవుంది. ఏదేశమైతే తన నాగరికతను, సంస్కృతిని మరచి, లెక్కచేయక, పెడత్రోవను పోతుందో, ఆదేశములోని సారస్వతముకూడా తక్కువస్థాయిలోనే వుంటుంది.

సంస్కృతికి, సాహిత్యానికి ఎట్టిసంబంధంవుందో, తెలుసుకోడానికి మనకు ఉదాహరణ శ్రీకందుకూరి వీరేశలింగంగారి రచనలే. ఆనాడు మనసంఘంలోని దురాచారాలు, అవినీతిపనులు, ముఖ్యంగా వితంతువులుపడే దురవస్థలు,— వీటిని తమరచనలద్వారా ఖండించారు, పంతులుగారు.

ఆదేమాదిరిగా గురజాడవారి రచనలుకూడా ఆనాటి సాంఘిక జీవితాన్ని ప్రతిబింబింపచేశాయి. ముసలివరులు కన్యలను కొనుక్కునే దురాచారాన్ని తమ "కన్యాశుల్కం" నాటికద్వారా ఖండించారు. అంతేకాదు. పుత్తడిబొమ్మ పూర్ణమ్మ గేయకధలోకూడా ఆనాటి దురాచారాల ఫలితాన్ని వెల్లడిచేశారు. వారి ''పూర్ణమ్మకధ'' "కన్నెక" మొదలైనవి తెలుగుసాహిత్యంలో కళాఖండాలని చెప్పవచ్చును. ఈనాడు మనలో జాతిమతకుల విభేదాలను విస్మరించి, ఆదర్శవివాహాలను చేసుకుంటున్నామంటే, అది ఆనాటి సాహిత్యంవలన కలిగిన సంచలన ఫలితమే!

ఏదేశచరిత్రచూచినా, ఆదేశంలో మంచిసాహిత్యం, విలువలేని సాహిత్యం— యీరెండురకాలూ ఉండనే ఉంటాయి. ఎటొచ్చీ ఆదేశంలోని ప్రజలు ఎంతవరకు ఆమంచిని గ్రహిస్తారో, దానినిబట్టి ఆదేశంయొక్క నాగరికత, సంస్కృతి ఆధారపడివుంటుంది. ఇది అందరికీ తెలిసినవిషయమే. కాని, మహిళలు, మనసారస్వతాన్ని చదివి, ఎంతవరకు విజ్ఞానవంతులౌతున్నారో చూద్దాం. మనతెలుగులో కావ్యాలు, పురాణాలు, నవలలు, నాటికలు, ప్రహసనాలు, విమర్శనాగ్రంధాలు, పత్రికలు మొదలైనవి ఎన్నోప్రచురితమవుతున్నాయి. వీటిని మనస్త్రీలు ఎంతమంది చదువుతున్నారు? ఎంతమందికి మన సారస్వతం అందుబాటులోవున్నది? మనకు గ్రంధాలయాలు ఉన్నాయి. మహిళలు గ్రంధాలయానికివెళ్లి, తమకు కావలసిన పుస్తకము— ఏనవలో, ఏకావ్యమో, ఏపురాణగ్రంధమో తెచ్చుకొని, లేదా తెప్పించుకుని, చదువుకునే అలవాటు ఏకొద్దిమందికోగాని లేదనే చెప్పాలి. ఎక్కువమందిస్త్రీలు తమవిరామ కాలాన్ని వృధాచేస్తున్నారనే నానమ్మకం. మంచి సాహిత్యంతో పరిచయమున్నస్త్రీలకూ, ఏమీచదువనిస్త్రీలకు వ్యత్యాసం ఇట్టేతెలిసిపోతుంది. పుస్తకాలు చదివితేనేగాని సారస్వతంలో అభిరుచికలుగదు. అభిరుచి కలుగుతేనేగాని సంస్కృతి వృద్ధిపొందదు.

అయితే ఇందులో ఒక చిక్కువుంది. మనకు ఇప్పుడు లభిస్తున్న పుస్తక ప్రపంచంలో చూస్తే, అచ్చయిన పుస్తకాలన్నిటినీ సారస్వతం అనడానికి వీలులేదు. కేవలం తాత్కాలిక కాలక్షేపానికిగాను, బోలెడు చవకబారునవలలు ప్రచురితమవుతున్నాయి. రైల్వే ప్లాటుఫారంమీద అమ్ముడుబోయే రకాలు మనం చూస్తూనే

వున్నాం; చదువుతూనే ఉన్నాం. ముసుగులో మర్డర్; వంటింట్లో హత్య; ప్రక్కింటి అమ్మాయితో ప్రణయం- ఇటువంటి నవలలు చదువుతే, అవి సంస్కృతికి ఎంత మాత్రం దోహదం చేయవు. ఎవరి చేతిలోనైనా, అటువంటి సాహిత్యాన్ని మనం చూస్తే, వెంటనే ఆ వ్యక్తి యొక్క సంస్కృతిని విలువకట్టగలం. అందుకే కొందరు యువతీ యువకులు, ఎవరేనా పెద్దలు చూస్తే, బాగుండదని తెలిసీ కూడా, యీ చవుకబారు సాహిత్యాన్ని రహస్యంగా చదువుతూ వుంటారు,

ఏదిమంచి సాహిత్యం, ఏదికాదు అనే విచక్షణా శక్తి మనం అలవరచుకోవలసి వుంటుంది- అటువంటి విచక్షణా దృష్టితో చూస్తే, మన సాహిత్యంలో సుమారు 25 సంవత్సరాలనుంచీ నూతనంగా సృష్టింపబడుతూన్న శ్రవ్యసాహిత్యం మన సంస్కృతికి ఎంతో దోహదం చేస్తోందని నానమ్మకం. ఆకాశవాణీ యీ సాహిత్యాన్ని తమ కార్యక్రమాల్లో ప్రసారం చేస్తోంది.

ఇప్పుడు సాహిత్యంలో ఇంకొక శాఖను గురించి కాస్త ముచ్చటించి, నా ప్రసంగం ముగిస్తాను- అది బాలసాహిత్యం- రేపు ఆదర్శపౌరులుగా రూపొందవలసిన మన బాలలకు ఎటువంటి సాహిత్యం కావాలి? ఎట్టిసాహిత్యం ఇప్పుడు చెలామణిలో వున్నది అన్న విషయం మనం గమనిస్తే మనం ఎంతో వెనుకబడి వున్నామనిపిస్తుంది. బాలసాహిత్యం అనే పేరిట ఎన్నో పుస్తకాలు వందలకొలది ప్రచురితమయాయి. ప్రౌఢ సాహిత్యంలోని పుస్తకాల పేర్లన్నిటికీ ముందు 'బాల' అనే పదం తగిలించినంత మాత్రాన అది బాలసాహిత్యం అనిపించుకోదు. బాలలకు అసలు అర్థంకాని భాషతోను, సమాసాలతోను, వెలువడుతూన్న పుస్తకాలు ఎన్నో చూపవచ్చును. బాలల చిన్నారి, నిష్కల్మషమైన మెదడు లోనికి ఎక్కవలసిన భావాలు ఎంతో సున్నితంగాను, ఆదర్శవంతంగాను, ఉండాలి. బాలలకు, ఇవి మంచి పుస్తకాలు, ఇవి చెడ్డపుస్తకాలు అని తెలుసుకునే విచక్షణాశక్తి ఉండదు. అందుచేత, బాల సాహిత్య రచనలలో మనం ఎంతేని జాగ్రత్త వహించుట అవసరం.

మనం జాతీయ సమైక్యతా భావాలను పెంపొందించాలి, మనసాహిత్యం అందులకు ఉపకరించాలి అని అనుకుంటూన్న ఈరోజుల్లో యీ కవనం మన బాలసాహిత్యంలో కనబడింది. వినండి;

"నీకు తోచినరంగు నీవు వేయకయున్న
మాటి మాటికిరంగు మార్చుచుండకయున్న
జగతిలో నీవింక జీవించుటే సున్న!"

ఇటువంటి రచనలు బాలలకు యేవిధమైన సంస్కృతిని ఇస్తాయో చెప్పండి.

ఇక కథా సాహిత్యంలో కూడా, మన బాలలకు కేవలం వారిస్థాయికి అందు బడిలో లేని రచనలే వస్తున్నాయి.

అలెగ్జాండరు కథను గురించి ఒక బాలవాఙ్మయ రచయిత ఇలారాస్తున్నారు. ఈశైలి, బాలలకు ఎంతవరకు అర్థమవుతుందో చూడండి,

"ప్రపంచవిజేతగా సుప్రతిష్ఠ పొందా
మన్న కాంక్షతో పురోగమించిన గ్రీకు
దేశాధిపతి అలెగ్జాండరు భారతభూమిలో
పురుషోత్తమునితో ప్రతిఘటించి,
పరాజితుడై, తిరోగమించాడు."

ఇది చదివే చిన్నారిబాలలకు ఎంతవరకూ ఆపదాలు బోధపడతాయో మనమే ఊహించుకోవాలి.

పిల్లలకు విజ్ఞాన వికాసములను పెంపొందించే సాహిత్యం ఎంతేనా అవసరం. అటువంటి బాలసాహిత్యం దేశంలో విరివిగా వ్యాప్తిలోకివస్తే, మన బాలల యొక్క సంస్కృతికూడా ఎంతో వృద్ధిలోకి రాగలదు.

---

*

సాహిత్యం సాంస్కృతిక విలువలు

శ్రీమతి కె. రామలక్ష్మి ఆరుద్ర

సాహిత్యమూ, సంస్కృతీ –యీ పదాలు రెండూ నిర్వచనపు చట్రాలలో నిలవనిపదాలు. మానవ మేధను పట్టీ మానవ వ్యవస్థను పట్టీ వీటికి స్వరూప భేదాలు ఏర్పడుతూవుంటాయి. అందుకే వాటి నిర్వచనాలుకూడా సార్వకాలికంగా కాకుండా కాలానుగతంగా వుంటూవుంటాయి. అర్థంకాని, కొరకబడని వర్ణనలతో కటువుగా సాగిన కథా గమనంతో నారికేళపాక సదృశంగా సాగిన రచనలొకనాడు సాహిత్యం అనిపించుకొన్నాయి. కాని యీనాడో–అతి సులభమూ అందరికీ అర్థమూ అయే శైలీ జనాదరణపొంది రాణిస్తూంది. అలాంటి రచనలనే సాహిత్యం అంటూ పిలుస్తున్నారు. అంతమాత్రంచేత యీ కాలంలో పాతకాలపు రచనలు రావడంలేదని కాదు. నా ఉద్దేశం. అవీ యివీ కూడా వున్నాయి. కాని ఆదరణమటుకు సులభసాహిత్యంవైపునకే మొగ్గుతుంది.

అలాగే సంస్కృతి కొన్ని దశాబ్దాల క్రితందాకా, ఆడది ఇంట్లో వుండడం సాంప్రదాయం, ఘోషాలో మసలడం సంప్రదాయం. ఎనిమిదోఏట పెళ్లి చేసుకోవడం సంప్రదాయం. పదోఏట భర్తపోతే ఉపవాసాలు ఒంటిపూటలూ సంప్రదాయం. కాని యీ నాడో స్త్రీ సర్వస్వేచ్ఛాపరురాలుగా అన్నిరంగాలా సమున్నతంగా గుర్తింపబడింది. స్త్రీ నెక్కడైనా చిన్నచూపు చూస్తే అక్కడ కల్చర్ లేదని భావిస్తున్నాం. అందుకే ఆనాటి సంస్కృతీ లక్షణాలన్నీ ఈనాడు అనాగరికంగా పరిణమించి పోయాయి అనుకోవడం.

సాహిత్యం అన్నది సాంఘిక జీవన దర్పణం అని అంటారు. సాహిత్యం అన్నది దైనందిన జీవిత సమస్యలని గుర్తించి, చిత్రించి, సమస్యా పరిష్కారమార్గాన్ని సూచించాలి అంటారు. సాహిత్యం మానవజీవిత యితిహాసంకాని ఊరిదంపు కాదంటారు. కాని జాగ్రత్తగా ఆధునిక సాహిత్య ప్రక్రియల ఫలితాలని చూస్తుంటే, సాహిత్యానికీ జీవితానికీ ఏం సంబంధం లేదనిపిస్తుంది. సాహిత్యంలో సంస్కృతికి కూడా స్థానం అంతంత మాత్రంగానే యిస్తున్నారు అనిపిస్తుంది. దీనికి కారణం ఒకటని తోస్తుంది నాకు. అధునాతన కాలపు మానవులకు తీరుబాటు తక్కువ. ఒంట పట్టించుకోవాలని జాగ్రత్తగా పుస్తకాలు చదివే అలవాటు తక్కువ. కాలక్షేపానికి వినోదానికి సినిమాలు నాటకాలు చూసినట్లే సాహిత్యం అధ్యయనం చేస్తాడు. దీనికి అతనినే మనం బాధ్యునిగా చేయలేము. అది కాలం విధించిన శాపంఅని చెప్పాలి. అది కాలపు అవసరాలదృష్ట్యా సృష్టింపబడుతున్న సాహిత్యం అనాలి.

సాహిత్యం సాంస్కృతిక విలువలను పెంపొందించాలి అంటారు. నిజమే. కాని సినలైఫ సాహిత్యం అన్నది సాంస్కృతిక విలువలను ఆధారం చేసుకొనే కదా ఉద్భవిస్తుంది. నిజానికి ఏ యుగంలోని సాహిత్యం అయినా తత్కాల సాంఘిక జీవిత అవసరాలను బట్టి జనించిదాన్నే ప్రతిఫలిస్తుంది. బౌద్ధజైనమతాల ప్రభవం నుంచి సంఘాన్ని వైదికాచారాల దారికి మళ్ళించవలసిన ఆదర్శం ప్రబలంగా లేకపోయినట్లయితే నన్నయ్యగారి భారత ఆంధ్రీకరణ అలాజరిగేది కాదేమో! ఒక్కొక్కప్పుడు యదార్థ సాంఘిక పరిస్థితులను చిత్రించకుండా సాహిత్యం, ఆదర్శవంతమైన స్వాప్నికజగత్తును సమ్మదగినంత చక్కగా చిత్రిస్తుంది. అటువంటి రచనలలోని నినాదాలను ఎలుగెత్తి ఉద్ఘోషించేవాళ్ళు వాటిని ఆచరణలో పెడుతున్నారా అన్నది ఆలోచింప తగ్గ విషయం. బహు భార్యాత్వం పెచ్చు పెరిగిన రోజులలో ఏకపత్నీవ్రతాన్ని ఉపదేశించే ఆదర్శపురుషుని చరిత్రను వాల్మీకి అమర కావ్యంగా గానంచేశాడు. శ్రీరామచంద్రుడు భారతావనిలో అందరికీ ఆరాధ్య దైవమే. అయితేనేం? బహు భార్యానిషేధం చట్టం అయినా సంఘంలో యివాళగూడా ఎందరు యిద్దరు భార్యలవారున్నారు? వారిలో ఎందరోకదా శ్రీరామ భక్తులు! యీ పరస్పరవైరుధ్యరీతులని గురించి ఆలోచిస్తే సాహిత్యానికి ఇవాళ సాంస్కృతిక విలువలకీ ఎంతటి సంబంధముందో తెలుస్తుంది.

కాళిదాసు 'శాకుంతలం' లో తీసుకున్న సమస్య నాటికి నేటికీ అలాగే వుందికదా! నాయకుణ్ణి ధీరోదాత్తుణ్ణి చేయడం కోసం కాళిదాసు శాపంవల్ల మగవాడికి మతిమరుపు వచ్చింది అన్నాడు. యీనాటి సాంఘిక పరిస్థితులలో ప్రకృతి సిద్ధమైన మానసిక విధానాలు శాపాలై ఎంతమంది శకుంతలలను నిస్సహాయులను సృష్టిస్తున్నాయి? శకుంతలం చదివి కన్నీరు పెట్టేవాళ్ళు నిత్యజీవితంలోని వంచితలపట్ల సానుభూతి చూపించలేకపోతే–అది మనుష్యులలో సంస్కృతి లోపమా? సాహిత్యపు లోపమా?

మన భారతీయ దృక్పథంలో యిహలోకానికెట్టి విలువలేదు. మన శాస్త్రత్రయం అంతా ఆధ్యాత్మిక చింతనమే అన్న ఆత్మవంచన జరుగుతున్నంతకాలం నిజమైన సాంస్కృతిక విలువలనిపించే సాహిత్యం రానేరాదని చెప్పుకోవచ్చు. ఇరవై నాలుగుగంటలలో ఏ పావుగంటో పారమార్థిక చింతన వుంటే వుండవచ్చు. అదీలేని భౌతిక జీవనపోరాటంలో ఎందుకూ పొందని తాత్విక సోపానాలపై రచించిన సాహిత్యం ఎలా ప్రయోజనకారి అవుతుంది;

పురపాలక సంఘాలు కట్టించే మంచినీటి రిజర్వాయిరుల లాంటివే మన సాహిత్యం సాంస్కృతి విలువలూ మొదలైనవి. రిజర్వాయిరు లాంటి సాహిత్యంలో సాంస్కృతిక విలువలనే మంచినీళ్ళు దాచుకుంటాంగాని అందులోఏనాటికానాడు సగానికి సగం వ్యర్థంకాక తప్పదు కదా, రిజర్వాయిరు లోపభూయిష్టం అయినప్పుడు!

ఒక్కొక్క యుగానికి ఒక ఫిలాసఫి అంతర్లీనంగా వుంటుంది. సామ్యవాద దృక్పధంతో అభివృద్ధి ప్రణాళికలు వేసుకొని యాంత్రిక నాగరికతలు అలవరచుకొనే యీ సంఘంలో ఇంకా పూర్వకాలపు గగనపుష్పాలతో — సాహిత్య పూజలు చేయడంతో - ఆ సాహిత్య పుష్పాలలో నెత్తావులు కాని [illegible] సాంస్కృతిక విలువలు కాగితపు పువ్వులే అవుతాయి. ఇందులో ఒక్క సుగుణం కన్పిస్తూంది నాకు. యీ సాహితీ కుసుమాలు కాగితపు పూవులని తెలిసిపోయాక కనీసం మోసపోవడానికి కూడ ఆస్కారం వుండదు. అందుకు మనం అభినందించుకోవాలి. ఆధునిక సాహిత్యంలో ప్రస్ఫుటంగా కానవస్తున్నదిదే. సమానాంతర రేఖలలాగ వీటిలో నిత్యజీవితపు సాంస్కృతిక విలువలూ, సాహిత్యపు విలువలూ ఎక్కడికక్కడ జంక్షన్స్‌లో కలిసే రైలు పట్టాలలాగా. అప్పుడప్పుడు ఉదాత్తమైన రచన రావడమూ అది సర్వసాధారణంగా బహుజనాదరణ పొందక కాలగర్భంలో కలిసిపోవడమూ జరుగుతుంది.

సాహిత్యంలో సాంస్కృతిక విలువలు ప్రతిబింబించి రాణించాలంటే రచయితలలో దృక్పథవైశాల్యం రావాలి. వ్యక్తిగత సంకుచిత అభిప్రాయాలూ, ఆదర్శాలూ అనే రంగుటద్దాలలోంచి సంఘజీవితాన్ని తిలకించడం మానేయాలి. సర్వమానవత సార్వజనీనత సూత్రదృష్ట్యా నీ చుట్టూ మానవాళిని తిలకించ గల్గాలి. ఊహల తూగుటుయ్యాలలోని సాంస్కృతిక విలువలను కాకుండ నిత్యజీవితంలో పెరుగుతూ తరుగుతూ పోతూన్న విలువలని నీ వూహల పుష్పలలో బిగించగల్గాలి. ఆనాటికి గాని నిజమైన సాంస్కృతిక విలువలు సాహిత్యంలో ప్రతిబింబించవు.

సాహిత్యము-సాంస్కృతిక విలువలు

ఆంధ్రమహిళా సభ రజతోత్సవ సందర్భాన రచయిత్రుల సమ్మేళనం జరిగింది. రెండురోజుల పాటు జరిగిన ఈ సమావేశంలో సుమారుగా [illegible] రచయిత్రులు పాల్గొన్నారు. ఆ సమ్మేళన సందర్భంలో చదివిన వ్యాసాలని సంగ్రహంగా ఆంధ్రమహిళలో వరసగా ప్రచురిస్తున్నాము. ఈ నెలలో కొందరివి వ్యాసాలని మా పాఠకులకి పరిచయం చేశాము.



డాక్టర్ ముత్తులక్ష్మి రెడ్డి

'అమ్మా' అను మాతృశబ్దంతో ప్రేమగా వందలాది అనాథ శిశువులచేత, పతితస్త్రీలచేత, పరిత్యక్తలచేత అనుదినమూ పిలువబడే మాతృమూర్తి డాక్టర్ ముత్తులక్ష్మిరెడ్డి. అవ్వాయ్‌సదనంలో అనాథ శిశువులకి, విద్యార్థినులకి, అనాథస్త్రీలకి, అందరికీ యీమె మాతృస్థానం ఆక్రమించింది. కష్టాల్లో వున్నవారికి యీమె అభయహస్తమొక పెన్నిధివంటిది. పతితులనైనా, అనాథలనైనా, కష్టాల్లోవున్న వారినైనా ఎటువంటి వారినైనా యీమె తనచల్లని చేయితో ఆదరించి వసతికలిగిస్తుంది. అమ్మా అని నోరారపిలిచేయీఅనాథలకి, యీమెప్రేమ నేరాదు, సానుభూతిని, దయనీ చూపి, వారికి తగు సలహాలనిస్తుంది.

సాంఘిక సేవా సంస్థలు నెలకొల్పడం, సంఘసేవ చేయడం, గౌరవ బిరుదులుపొందటం యివన్నీ అనేకులు చేయగలరు — కాని వందలాది స్త్రీలచేత, అనాథ శిశువుల చేత 'అమ్మా' అని నిజమైన మాతృప్రేమతో ఆరాధింపబడటం అన్నది ఏకొద్దిమందో చేయగలరు. అటువంటి పవిత్రమైన మాతృస్థానాన్ని అలంకరించడం, యీమెకి అనాథస్త్రీలపట్లగల అత్యంతదయ, ప్రేమలకి నిదర్శనం, అనవరతమైన సేవాధర్మం, అపూర్వమైన ప్రేమవాహిని ఆమెలో వుండటంవల్ల — ముత్తులక్ష్మిరెడ్డి అనాథలపాలిట మాతృమూర్తి కాగలిగారు.

ఈమె విద్యాభ్యాసమంతా అత్యంత వేగంతోనూ, అనన్యమైన ప్రతిభావిశేషాలతోనూ గడిచిపోయింది. భారతదేశంలోని స్త్రీలలో చాలారంగాల్లో మొట్టమొదటి స్త్రీగానిలబడిపోయే గౌరవం ఈమెకే దక్కింది.

డాక్టర్ ముత్తులక్ష్మి పుదుక్కోట సంస్థానంలోని ఒకానొక సామాన్య కుటుంబంలో పుట్టారు. తండ్రి స్కూలు టీచరు. విద్యాభ్యాసంపట్ల ఈమెకి గల ఆసక్తి చూసి ఆనాటి సంస్థానాధీశుడు ఈమె కొరకు పురుషుల కాలేజీలో ప్రత్యేకంగా సీటు యిప్పించారుట. అప్పటికి స్త్రీలు చదువుకోవడంలేదు.

ఈమె మద్రాసు మెడికల్ కాలేజీలో చదివిన తొలి మహిళ, 1912 లో మెడ్రాస్ మెడికల్ కాలేజీ పట్టభద్రురాలయింది.

ఈమె విద్యార్థిదశలో అనేకమయిన మెరిట్ సర్టిఫికెట్లూ, గోల్డ్ మెడల్సూ పొందినది. ముత్తులక్ష్మి తొలి మహిళా డాక్టరేకాదు. మద్రాసు మెటర్నిటీహాస్పటల్‌కి, మద్రాసులోని కంటి ఆస్పత్రికి మొట్టమొదటి హౌస్ సర్జను. ఒక్కస్త్రీలలోనేకాదు, పురుషులలో కూడా హౌస్ సర్జను అయిన ఘనత యీమెకే దక్కింది. 1914 లో ఈమె డాక్టర్ సుందరరెడ్డిని వివాహం చేసుకున్నారు. ప్రప్రథమ లేడీడాక్టరు అవటంవల్ల ప్రాక్టీసు విపరీతంగా వుండేది. వైద్యసేవనుండి ఈమె దృష్టి సంఘసేవ వైపుమళ్లింది. వైద్యవృత్తిలో అసంఖ్యాకంగా తటస్థపడె బీద సాదల సంక్షేమం కొరకై ఈమె తన దృష్టిని మరల్చడం మొదలుపెట్టారు.

ధనసంపాదనే జీవితధ్యేయంగా పెట్టుకునేవ్యక్తుల కోవకి చెందినవారుకాదు ముత్తులక్ష్మి. అందుకనే ఆమె తన అనన్యప్రతిభని, శక్తిని బీదసాదల క్షేమంకొరకు వినియోగించడం మొదలు పెట్టారు. విడోస్ హోమ్, సోషల్ సర్వీస్ లీగ్‌వంటి స్త్రీసంస్థలేగాక, బీదసాదలు నివసించే మురికిపేటల్లోకికూడా వెళ్లి అక్కడి స్త్రీలకి వుచితవైద్యసేవ చేస్తూండేది. భారతదేశంలో మహిళా సంఘాలన్నిటిలోనూ యీమె పాల్గొని వుచితరీతిని సహాయం చేస్తుండేది. మాతాశిశువులు, స్త్రీలు ఈరెంటి విషయంలో ఆమెకి ప్రత్యేకశ్రద్ధ. స్త్రీలకి వోటుహక్కు కావాలని పోరాడిన వారిలో యీమె ముఖ్యులు.

1917 ప్రాంతాల మద్రాసులో చాలా సేవాసంస్థలు యీమె చేతి చలవవల్లనే తలెత్తుతున్నాయి. శారదా హోమ్, సేవాసదనం, సొసైటీ ఆఫ్ ది యిండియన్ లేడీస్ మొదలైన మహిళా సంస్థల అభివృద్ధికొరకై ఈమె తొలిరోజుల్లో చాలా పాటుపడ్డారు. ఆరోగ్య మాతా శిశుసంరక్షణ సంఘాల అభివృద్ధి కొరకై పాటుపడటమేగాక హెల్త్ స్కూలు స్థాపించడానికి కూడా చాలా కృషిచేశారు.

1926 లో ఈమె మద్రాసులోని తన కార్యకలాపాలకి కొంతవ్యవధి నిచ్చి, ఇండియాప్రభుత్వపు సహాయంతో ఇంగ్లండు వెళ్లారు. అక్కడ వైద్యవృత్తిలో ముఖ్యంగా మాతాశిశువుల జబ్బులలో ప్రత్యేకకృషి సలిపారు. ఒక్కవైద్యవృత్తి విషయంలోనేగాక, లండన్‌లోని సాంఘిక సేవా సంస్థలని అనేకంచూసి, అచ్చటి వారి కార్యకలాపాలని అవలోకింపుచేసుకు, 1926 లో పారిస్‌లో జరుగుతున్న ఇంటర్నేషనల్ వుమన్స్ కాంగ్రెస్‌లో భారతీయ డెలిగేటుగా పాల్గొన్నారు.

శాశ్వత పీఠంనుంచి మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ మెంబరుగా, అప్పటి డిప్యూటీ ప్రెసిడెంటుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. కౌన్సిల్‌కి డిప్యూటీ ప్రెసిడెంటుగా ఎన్నికయిన తొలిభారత మహిళ ఈమె. ఈమె డిప్యూటీ ప్రెసిడెంటుగా వున్నప్పుడు శాసనసభా విధులలో అనేకమైన మార్పులు తెచ్చారు. ముఖ్యంగా ఆరోగ్య, విద్యా, సాంఘిక నైతిక విషయాలలో ఎన్నో మార్పులు కూడా తెచ్చారు. బాలికలకి, స్త్రీలకి విద్యావిషయాలలో ప్రత్యేకమైన సదుపాయాలు, స్త్రీలు, పిల్లలు ఆరోగ్య విషయమై వైద్య సదుపాయాలు, మాతా శిశు ప్రసూతి శిక్షణ సదుపాయాలూ మొదలగు ఎన్నో మార్పులు శాసనసభద్వారా తీసుకొచ్చారు. "శాసనసభా సభ్యురాలుగా నా అనుభవాలు" అన్న ఈమె గ్రంథాన్ని ప్రతిస్త్రీ చదివి తెలుసుకోవలసినది ఎంతో వున్నది.

మాంటేగ్ ఛెమ్స్‌ఫర్డ్ సంస్కరణల అనంతరం ఏర్పడిన హార్టోగ్‌కమిటీలో డాక్టర్ ముత్తులక్ష్మి మహిళా మెంబరుగా ఇండియా, బర్మాలని, ఆసేతుహిమాచల పర్యంతం పర్యటించారు. ఈ పర్యటనకాలంలో భారతావనిలో మూలమూలలకీ వెళ్ళి భారతీయ స్త్రీల విద్యావిషయాల గురించి అనేక సంగతులు సేకరించారు. స్త్రీ అవతంవల్ల ఘోషా పద్ధతికి, సేవా సంస్థలకి, అన్ని చోట్లకి ఆమె స్వయంగా వెళ్ళి విషయాలు ముఖ్యంగా సేకరించగలిగారు. ఈ కమిటీరిపోర్టులో స్త్రీవిద్యను గురించి ఈమె రాసిన నివేదిక భారతదేశంలోని అన్నిమూలల వారిని ఆకర్షించింది.

బాల నేరస్థుల న్యాయస్థానాలకి ప్రాతిపదిక వేసింది ఈమెయే. ముప్పైఏళ్ళక్రితం మద్రాస్ చిల్డ్రన్స్ ఎసోసియేషన్‌కి ఈమె గౌరవకార్యదర్శిగా ఎనిమిదేళ్లు పనిచేశారు. ఆ ఎసోసియేషన్ ఈనాడు బాలనేరస్థుల న్యాయస్థానాలకీ, జూనియర్, అండ్ సీనియర్ సర్టిఫైడ్ స్కూళ్ళకీ, బాలబాలికల క్లబ్‌లకీ మాతృసంస్థ అయింది. ఆ ఎనిమిదేళ్ళ కార్యదర్శిని పదవిలో ఆసంస్థ బాగా విస్తృతపరచడమే గాక, ధిస్ట్రిక్ట్‌లో అనేకమైన మార్పులుకూడా సూచించారామె. ఆనాటి ఆమెసూచనలు ఈనాడు చాలామటుకు కార్యరూపం దాల్చాయి.

1930 లో వోటుహక్కు పరిశీలించడానికి లోథియన్‌కమిటీ భారతదేశం సంచారం చేసినప్పుడు డాక్టర్ ముత్తులక్ష్మి తన లెజిస్లేటర్ పదవినీ, పుష్కలంగా గణించే వైద్యవృత్తినీ రెంటినీవదిలి, స్త్రీలవోటు



డాక్టర్ ముత్తులక్ష్మిరెడ్డి

హక్కుకోసం సాక్ష్యాలు సేకరించడం మొదలు పెట్టింది. భారతదేశంలో స్త్రీసంస్థలన్నిటి అభిప్రాయాలను సాకల్యంగా సేకరించి, ఇండియాలోని స్త్రీల సాంఘిక పోరాటస్థితి, మరుసటి సంవత్సరం లండన్‌లోని జాయింట్ పార్లమెంటరీ సెషన్‌లో తన నివేదికను సమర్పించింది.

భారతీయస్త్రీలకి వోటుహక్కు రావడానికి డాక్టర్ ముత్తులక్ష్మిరెడ్డి ఎంతపోరాడిందో యీనాటివారికి చాలామటుకు తెలియదు. ఈమె భారతావనిలోని స్త్రీ సంస్థల నుంచి సమాచారం సేకరించడమేగాక - ఆవిషయమై లండన్ పార్లమెంటులో ఘట్టిగా వాదించింది. ఆసమయంలో చికాగోలోని యింటర్ నేషనల్ వుమెన్స్ కాంగ్రెస్‌కి భారతీయ ప్రతినిధిగా వెళ్లారు. ఒకవైపు సాంఘిక కార్యకలాపాలతో సతమతమవుతున్నా ఆమె తనవృత్తిధర్మాన్ని మరచిపోలేదు. ఈప్రయాణంలోనే న్యూయార్క్ లోని హాస్పిటల్స్‌నీ, సంక్షేమ కేంద్రాలనీ

దర్శించారు. ఈమె ఆలిండియా వుమెన్స్ ఎసోసియేషన్‌కి గౌరవ కార్యదర్శినిగా వుండి, ఆ ఎసోసియేషన్ తరపున 'స్త్రీధర్మ' అను పత్రికను నడుపుతూ నలభైలనాటి రాజకీయ చైతన్యంలో స్త్రీల పాత్రను మర్చిపోలేదు.

సంఘ సేవలో పేరెన్నికగన్న ఈమాతృమూర్తి ఒక్క అనాథలూ, స్త్రీలూ వీరివిషయమేగాక - ముష్టివారి విషయం, కుష్ఠురోగుల విషయంలోకూడా అనన్యమైన సేవచేశారు. ఈమె నిరంతర సేవాతత్పరత ఫలితమే ఈనాటి బెగ్గర్‌హోమ్స్, లెప్పర్ హోమ్సూను.

డాక్టరుముత్తులక్ష్మిరెడ్డిలో సేవాతత్పరత, పతితులపట్ల సానుభూతి కలగడానికి కారణం - శ్రీ వీరేశలింగం పంతులు, రఘుపతి వెంకటరత్నంనాయుడుగార్ల ప్రభావమే. చిన్నతనంనుంచి ఈమెలో బ్రహ్మసమాజపుభావాల ప్రభావం కన్పిస్తుంది. వీరేశలింగంపంతులువంటి సంస్కర్తల అడుగుజాడలలో నడిచిన ఈమె శాసనసభా సభ్యురాలుకూడా కావడంవల్ల, తమ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని, స్త్రీలకి వుపకరించే ఎన్నోబిల్లులు పాస్ చేయించడానికి కారణభూతురాలయింది. ఈమె స్త్రీలపట్ల చేసిన సేవలో కొన్ని బిల్లులు మరువరానివి. దేవదాసీల వృత్తిని మాన్పించడం, ఆడమొగపిల్లలకు వివాహకాలం నాటికి వయసు మరికొంత వుండాలనడం, వేశ్యాగృహాలని, వేశ్యావృత్తిని అరికట్టడం, మొదలగునవి ఎన్నో చేశారు. ఈమె మద్రాసులోని విమెన్స్ ఎసోసియేషన్ స్థాపించడమేగాక దానికి ప్రెసిడెంటుగాకూడా వున్నారు.

అనన్యమైన ఈమె సేవానిరతికి చిహ్నంగా యీనాటికి పందలాది పసివారికి, పతితులకి ఆశ్రయమిస్తున్న 'అవ్వాయ్‌హోమ్' అడయారులో 1930 లో స్థాపించారీమె. ఈ హోమ్ వేశ్యా బాలికలను ముఖ్యంగా - పరిస్థితుల ప్రభావం వల్ల దిగజారిపోబోయే బాలికలని రక్షించి, వారికి తలదాచుకొనే స్థలంయిచ్చి, వారికి వృత్తివిద్యలూ, మామూలు విద్యా గరపుతూ, కొందరికి పెండ్లిండ్లు, కొందరికి జీవనోపాధులు కలిగించి, పతితులై పోవాలసిన ఆ అభాగ్యులని సౌభాగ్యవతులుగా, ఆత్మస్థైర్యం గల స్త్రీలుగా, మానవతులుగా తయారు చేస్తున్నారు. ఇంతకంటే ఈమె సేవా నిరతికి చెప్పతగ్గ ప్రత్యక్షనిదర్శనం యింకేంకావాలి? అడయార్‌లో కాన్సర్ యిన్‌స్టిట్యూట్ బాధితులపాలిటి పెన్నిధి. ఈ యిన్‌స్టిట్యూట్‌లో ఎందరో స్త్రీలకి అపారమైన వైద్యసౌకర్యం జరుగుతున్నది.

ఈమె సేవానిరతిని, అకుంఠిత సంఘసేవని కొనియాడుతూ ఈమెకి రాష్ట్రపతి 'పద్మశ్రీ' గౌరవ బిరుదు ప్రదానం చేశారు.

పతితులకి, బాధితులకీ, అనాథలకు, అనాథ శిశువులకు, దగాబడ్డ సోదరీమణులకి, నిరాశ్రయులకు, దుఃఖితులకు, రోగగ్రస్తులకి - సంఘంలో అణగద్రొక్కబడుతున్న నిర్భాగ్యులకు మాతృత్వం వహించిన ఈ దల్లని తల్లిని ఆంధ్రమహిళాసభ మొన్న సిల్వర్ జూబ్లీ వుత్సవాల సందర్భంలో గౌరవించి సన్మానించింది. ఈమాతృమూర్తిని సన్మానించడంలో ఆంధ్ర మహిళ తనను తానే గౌరవించుకొంది. ఈమాతృమూర్తిని గౌరవించడం అన్నది స్త్రీ జాతినే గౌరవించడమవుతుంది.

('ఆంధ్రమహిళ' రజతోత్సవ సంచికనుంచి)



*

- హృద్గీతి -

శ్రీ శాలిమాలి

ఏమయ్యా, ఆ ఉజ్జ్వలప్రభ?—
ఎరుగవో, ఆంధ్ర మహిళా సభ!—

ఒక మధురమూర్తి మానితస్వప్నం—
ఒక మహాశక్తి మానని యత్నం—

ఎరుగవో, ఆంధ్ర మహిళా సభ—
ఎరుగవే, ఆంధ్ర మహిళా ప్రభ

ఎంతమంది వలగొన్నది ఆ హృది,
ఎంత మంచి కలగన్నది ఆ మది!

ఎరుగవో, ఆంధ్ర మహిళా సభ—
ఎరుగవే, ఆంధ్ర మహిళా ప్రభ

మనిషికాదు— మనుష్యకోటి,
మనికికాదు— మహత్తరధాటి!

దిగంతముల నేమా శోభ?-
తెలియవా, రజతోత్సవ శోభ!

స్నేహాత్మక జీవితకావ్యం,
సాంస్కృతిక ఛందోబద్ధం;
సేవామయకార్య కలాపం,
జీవన సుఖమార్గ దాయకం—

ఎరుగవో, ఆంధ్ర మహిళా సభ—
తెలియవా, రజతోత్సవ శోభ

దక్షిణాది మహిళకు నెలవై,
ఉత్తరాది మహిళకు ఇరవై—
భావైక్యత పెరిగిన వ్యవస్థ,
భారతీయ మహిళా సంస్థ!

ఇరువది య్యైదేండ్ల కథ—
ఇది ఎద గగుర్పొడుచు కథ!

అరుగో, అరుగో
అన్నుల మిన్నలు—
ఆటల పాటల
అలవిరి బాటలు—
బృందావన
చిన్నారులు— లీలలు!

వారే, వారే
వనితా మూర్తులు—

విద్యా సక్తులు,
వికసిత శక్తులు—
ఆంధ్ర మహిళా సభ
ఛాయను— దీప్తులు!

అల్లరుగో,
అధినాయక మహిళలు—
సేవా నిరతలు,
స్థిర సంకల్పులు—
ప్రభవించె, స్వయం
ప్రభ, మహిళా సభ!

ఇది ఎద గగుర్పొడుచు కథ,
ఈ మహిళా సభ కథ—

అరుగో— రాణులు,
వితరణ పాణులు—
మాన్య, ఉదార
వదాన్యులు— వంతులు
పడి సమకూర్చిరి
భవంతులు—

అల్లవిగో, కను
మవె భవనమ్ములు!—
విద్యామందిర
వసతి వాసములు—
శిశు విహార మది,
ప్రసూతి గృహ మది—

కిరాయి అడుగని అదృశ్యు లెందరో
ముసాయి రోజుల శ్రమప్రదాతలు—

ఇక్కడ రాళ్లై
త్రినకూరి;
ఇట 'పల్లకి మో
సిన బోయీ'
గుండియ నిచ్చట
కొలు వుంచిరి,
ధన్యుల మనుకొని
పనిచేసిరి—

ఎద గగుర్పొడుచు కథ
ఈ మహిళా సభ కథ-

చెన్నపట్టణము కొణాచిగ సభ
చెన్ను మీరినది, ఇన్నాళ్లా—
ఆంధ్ర 'ఆంధ్రమహిళాసభ' గానటు
హైదరాబాదు నందుకొన్నది—

ఇరువది యైదేండ్ల సభ,
ఇది ఉజ్జ్వల ప్రభ!

ఆంధ్ర మహిళా మహాసభా—
ఆపద్భుక 'రజతోత్సవ శోభా—
లసత్పుత్రికా లలంతికా—

విలసత్పుత్రికా సుపుత్రికా—
వివర్ధమానా, విరాజమానా—
విస్తృతా, విశ్రుతా—
దుర్నిరీక్ష్యమై తోచు, నేటిసీ
సముజ్జ్వల దివ్య సాక్షాత్కారము!

చకితమ్మైనది
చేతము; హృదయము
సముద్గ్రము, ని
ర్గతమి గీతము! ★

అలంకరణ



శ్రీమతి ఎన్. బి. గీత

రజతోత్సవ సంచికలోని పై చిత్రమును రచించినవారు శ్రీమతి ఎన్. బి. గీత, మద్రాసు 20.

కవి హృదయం

శ్రీ ఏ. డి. గౌరీశంకర్

"హల్లో! శశికళగారూ! అప్పుడే వచ్చేశారే!" అన్న సరోజినిపిలుపుతో ఉలిక్కిపడి చూచింది అంతవరకేదో పాత వారపత్రికలను తిరగేస్తున్న శశికళ.

"ఓహో! సరోజినీ, కమాన్!" అంది శశికళ.

అంతలోనే జంటగా బాలాముణి, సుందరి క్లబ్బుకు వచ్చారు. "అబ్బబ్బా! అప్పుడే వచ్చేసారే! మిత్ర ద్వయము" అని రాగంతీసింది బాల.

"అదికాదే. రోజూ శశికళ చాల త్వరగా వచ్చేస్తారే! ఏమీపని పాటులేదేమో" అంది సుందరి.

"అనుకోమే! పెండ్లా, పేరంటమా!" అని గొణిగింది బాల.

"అంటే నీ ఉద్దేశ్యం?" అనినవ్వుగా అడిగింది సుందరి.

"అయ్యోరామా! యింతా తెలియదటే నీకు ఆమె ఆజన్మాంత బ్రహ్మచారిణి. అది ఆమె ప్రతిజ్ఞ." అంది సరోజిని మరింత రహస్యంగా.

"అబ్బా! ఎంతసేపు! రండి కేరమ్సు ఆడుకొందాం." అని విసుక్కొంది శశికళ.

సుందరి ఉండలేక పోయింది. ప్రక్కకు చేరి మెల్లిగా, "శశికళా! నీవెందుకే బ్రహ్మచారిణయ్యావు?" అన్నది.

"పోండి! అంతా గడుగాయిలే. యిప్పుడెందుకే అదంతా?" అని అంటూ కేరంబోర్డు వైపు దారితీసింది. శశికళ.

"కాదు! నీవుచెప్పక పోయావో, మేమంతా అలముటో, మాట్లాడం!" అని అందరు ఏకంగా అన్నారు.

"అబ్బబ్బా! ఎంతమొండి ఘటాలేమిటి. వినండి." అంటూ ప్రారంభించింది శశికళ.

నలుగురూ కేరంబోర్డు చుట్టూ నలువైపుల కూర్చొన్నారు.

"అవి నేను స్కూలుఫైనలు పూర్తిచేసిన రోజులు. నాన్నగారూ, నేను, పనివాళ్ళు మాత్రమే వుండేవారము. మాఅమ్మ లేనిలోటు నాకు తెలియకుండా గారాబంగా పెంచాడునాన్న. విశాఖపట్నంలో నాన్నగారికి అంతా తెలిసినవారే. మాదిపెద్ద బంగళా. నేనొక్కతనే వుండే దాన్ని పొద్దే నడిచేదికాదు. ఆరోజుల్లో శుభవారపత్రిక అంటే నాకు బలే యిష్టము, రావటంతోనే పత్రికంతా చకచక చదివేసేదాన్ని. 'విజయశ్రీ' గారి రచనలంటే నాకు బలే యిష్టము. ఆతడు గొప్పపేరుగల రచయిత. నవలలుకూడ వ్రాసేవాడు. ప్రతివారము పత్రిక ఎప్పుడొస్తుందా! ఎప్పుడు విజయశ్రీగారి కథలు చదువుదామా! అంటూ కిటికీవద్ద పత్రికతెచ్చే కుర్రాడికోసం కాచుకొనేదాన్ని.

ఒకరోజు యిల్లాగే పత్రికకోసం ఎదురు చూస్తున్నాను. పత్రిక కుర్రాడికేక వినబడగానే వెళ్ళి[illegible] తీసుకొన్నాను. పత్రికంతా చూచాను. గాలించాను. అంతా గాలించాను. కాని నా 'విజయశ్రీ' కథలేమీ కన్పడలేదు. ఎప్పుడూ. [illegible] ఎందుకు ప్రాణం [illegible]కొన్నాను. ఆరోజంతా నాకుమనస్సుబాగాలేదు అని అంటూ ఆపివేసింది శశికళ.

"ఎందుకే ఆపావు? చెప్పవే!" అంది బాల.

నాకు 'విజయశ్రీ' అంటేఅంత అభిమానము. ఆదరము! ఆతనికి, నాకు ఎంతో భేదంవుంది. కాని, ఆతనిని ఎప్పుడు చూస్తాను. మాట్లాడుతాను! అనికలలు కంటుండే దానిని.

ఇల్లావుండగా, ఒకసారి పత్రిక చివరిపేజీలో విజయ'శ్రీ'గారిని పరిచయంచేసారు. ఆతడు ఎం. ఏ., దాకా చదివాడట. తెలుగులో పాండిత్యము గలదట. వయసు పాతిక సంవత్సరాలు. అబ్బ! యివన్నీ చూచేటప్పటికి నాకుకల్గిన ఆనందం, సంతోషం యింతా అంతాకాదు.

నామనస్సు ఎంతగా ఆతడిపట్ల నిలచిందంటే, ఆతనినితప్ప మరెవ్వరిని వివాహమాడనని కచ్చితంగా అనుకున్నాను అంతే! నాదృఢ నిశ్చయాన్ని ఎవ్వరూ మార్చరనుకొన్నాను.

నేనప్పటి నుండి 'విజయశ్రీ'ని నా ప్రేమికునిగా తలచాను. ప్రతిస్త్రీ పురుషుణ్ని ప్రత్యక్షముగా ప్రేమించి పెండ్లి చేసుకొంటే, నేను మాత్రం 'విజయశ్రీ'ని పరోక్షంగా ప్రేమించాను.

పెండ్లీడు వచ్చిందని నాన్నగారు ఎన్నెన్నో సంబంధాలు చూచి వచ్చారు. తెచ్చారు. డబ్బుగలవారు నా కొఱకువచ్చారు. విద్యావంతులు నన్నుకోరారు. ఎంద

ఎందరో వచ్చినన్నూ కోడలిగ స్వీకరిస్తామన్నారు. కాని నాజీవిత సర్వస్వం విజయశ్రీదే ఎన్నడో సమర్పించేశానని నాన్నతో చెప్పేశాను. పాపం! నాన్నగారు తల్లిలేని లోటుచేత, పెంచిన మమతచేత నామాటను కాదనలేకపోయారు. ఆనాటినుండి నాన్నగారు నాకొరకై సంబంధాలు చూడలేదు.

ఆరోజు నాన్నగారు చాలా హడావిడిలో వున్నారు. పనివాండ్రపై కసురుతున్నారు. ఏవేవో ఏర్పాట్లు చేస్తున్నారు.

"ఏమిటి నాన్నగారు, ఎందుకింత?" అని ప్రశ్నించా.

"ఇంకా తెలీదామ్మా! "విజయశ్రీ" ఇకరెండురోజుల్లో మనవూరికి వస్తాడట. ఈవూర్లో కాలేజీ వార్షికోత్సవానికి పిలిపించారట. మన యింటికి ఆహ్వానించుదాం, అందుకేనమ్మా, యీ సర్దుబాట్లు," అన్నారు.

"ఎంత తియ్యని కబురుచెప్పావు నాన్నా!" అని మురిసిపోయాను లోలోనే.

"నేనే స్వయంగా అతనివూరికివెళ్ళి పిలుచుకొని రావాలనుకొన్నానమ్మా. అంతలోనే వచ్చేస్తున్నాడు" అన్నారు నాన్నగారు.

ఆరోజు వచ్చింది, ఏరోజో కాదు. నావిజయశ్రీ వచ్చే రోజు, ఆరోజంతా నాకో పర్వదినము. పనిపాటలన్నీ పూర్తిచేసేసుకొని, అలంకరించుకొని, బయట వరండాలో కాచుకొన్నాను.

ఆరోజు సాయంకాలం కళాశాలకు వెళ్ళారట. అతను బాగా ఉపన్యసించాడుట. ఏవేవో కావ్యాలను, రచనలను విమర్శించాడుట. కానీ నేనెల్లాపోగలను! ఎలా చూడగలను!

నాన్నగారు కళాశాలనుండి రాత్రి యింటికి వచ్చారు.

"నాన్నా! కాలేజీకి వెళ్ళావా? విజయశ్రీని చూశావా" అని అడిగా.

"విజయశ్రీ బాగానే ఉపన్యసించాడమ్మా. గొప్ప వ్యక్తి" అన్నారు.

"అతనిని మనింటికి ఆహ్వానించక పోయావా నాన్నా!" అన్నాను.

నాన్నగారు బాధగా నాతలనిమిరారు. "పిచ్చితల్లి శశీ! నీవిక ఆవిజయశ్రీని మర్చిపోఅమ్మా"

నా నెత్తిన పిడుగు పడినట్లయింది. "అమ్మా" అన్నాను.

"తల్లీ, అతడు గ్రుడ్డివాడమ్మా. ఒకకన్నే వుంది అతనికి." నా ఆశాజ్యోతి ఆరిపోయింది. తుఫానుగాలి నామనసులో చెలరేగిందప్పుడు. మనస్సంతా అల్లకల్లోలమైపోయింది.

నా 'విజయశ్రీ' గ్రుడ్డివాడట. అందవిహీనుడట. ఏకాక్షుడట. నేనతనిపైనింక ఆశవదలుకోవాలట. అని పరిపరివిధాల విలపించాను. పరోక్షంగా ప్రేమించాను, పెండ్లిచేసుకోదలచాను. కాని నావిజయశ్రీ నాకుతగనివాడట. అసహాయురాలనంటూ కుమిలిపోయాను.

నాన్నగారు ఎప్పటికో వచ్చారు, "ఏమిటి శశీ! ఇంకా ఎందుకు విచారపడుతావు? మంచి సంబంధాలున్నాయి. వాడెందుకు. తల్లీ! విజయశ్రీని మరచిపో, అంత అంధవిహీనుడికి నిన్నంటగట్టి నీజీవితం నాశనం చేయను శశీ! చేయనుశశీ!" అని అన్నారు. కాని నామనసు అంగీకరిస్తుందా! ఎప్పుడో వరించుకొన్నానే అతనితప్ప మరెవ్వరిని పెండ్లాడను. మనస్ఫూర్తిగా నామనసు అంగీకరించదు.

"నాన్నా! నేనెప్పటికీ పెండ్లాడను ఆవిజయశ్రీనితప్ప. లేదా నాజీవితాంతం బ్రహ్మచారిణిగా వుండిపోతా" అంటూ దుఃఖంలో మునిగిపోయా!

కళ్ళుతెరచి యీదేవుళ్ళకీ మ్రొక్కుతూ వుండిపోయారు నాన్నగారు, దార్లుగ వున్నారు. నాపరిస్థితిని నేనే గ్రహించాను.

సంవత్సరం గడిచిపోయింది. "నాన్నగారూ! ఆ 'విజయశ్రీ' ని ఒక్కసారి చూడాలనివుంది. మన యింటికి పిలిపించండి." అన్నాను.

"నాన్నా! విజయశ్రీని తప్ప మరెవ్వరిని పెండ్లాడను." అన్నాను.

"శశీ! వినవమ్మా నీవెందుకిట్లు. ఒక్కగా నొక్క కూతురవు. మంచి సంబంధం చూచి పెండ్లిచేస్తాను. నా కోర్కెను నెరవేర్చుతల్లీ! ఆవిజయశ్రీని మరచిపో!" అంటూ ప్రాధేయపడ్డారు నాన్నగారు.

నేను కళ్ళుమూసుకున్నాను.

"సరేనమ్మా, పిలుచుకవస్తాను." అంటూ వెళ్ళిపోయాడు నాన్న.

ఆరోజు ఉదయం పదిగంటలు కావొచ్చింది. నాన్నగారు, మరియొకరు బండిలోనుండి దిగారు. మా యింటికి పిలుచుక వస్తున్నారు నాన్నగారు. నాన్నవెంబడి వచ్చిన వారెవరో కాదు, నావిజయశ్రీయే.

విజయశ్రీగారు వచ్చారు.

కవి హృదయం

"విజయశ్రీగారు! ఈమె మా అమ్మాయి శశికళ. మీ రచనలు, నవలలు ఎప్పుడూ చదివేది. మీరంటే చాల అభిమానమండి." అని ఆగిపోయారు నాన్నగారు.

నేనతనికి నమస్కారంచేసి ప్రతినమస్కారం పుచ్చుకొన్నాను.

నాన్న ఎప్పటికో వెళ్ళిపోయారు.

నాన్న, నావిషయమంతా అప్పుడే 'విజయశ్రీ' కి చెప్పేశారు. కాబోలు అతడు నన్నుద్దేశించి.

"ఏమండి శశికళగారూ! యింకా మీరు వివాహము చేసుకోలేదా?" అని అడిగాడు.

ఏమని, ఏవిధంగా చెప్పను. ఏవిధంగా నాకోర్కెను వెల్లడించను?

"ఇంకాలేదండి".... అంటూ ఆగిపోయాను.

"అంతాతెలుసులేండి. నాన్నగారు చెప్పారు. అయినా ఈ అందవిహీనుణ్ణా మీరువరించేది. ఎవరైనా పరోక్షంగా ప్రేమించి పెండ్లిచేసుకోదలుస్తారా. నేను మీకు సోదరునితో సమానమండి" అన్నారు.

"శశికళా! నేనొకకవిని, రచయితను. అందుకే నేను పెండ్లిచేసుకో దలచ లేదు. నన్నెవ్వరూ వరించరు. నాలాటి భర్తనుపొందిన వనిత ఏనాటికి సుఖపడదు. వద్దు శశీ! వద్దు. ఎవరిజీవితమును నేను నాశనము చేయలేను. అందరు నాసోదరీమణులే. ఇకనుంచీ నీవు నాసోదరివి" అన్నారు విజయశ్రీ. అంటూనే ఆయనవెళ్ళిపోయాడు. నేను ఎంతసేపు అలా కూర్చుండి పోయానో నాకేతెలీదు.

"ఆనాటినుండి నేనుచేసిన శపథం నిలుపుకొన్నాను."

"అంతే! బాలా! అంతే. ఆనాటినుండి నా విజయశ్రీ– అన్నయ్యా బ్రహ్మచారి. నేనూబ్రహ్మచారిణిని" అంటూ– చేతుల్లోముఖం దాచుకుంది శశికళ.

★

పంచరత్నములు

శ్రీ కవిరాజహంస

బాలాంత్రపు వేంకటరావు

భారత దేశాధ్యక్షుం
డా॥రాధాకృష్ణ పండితాగ్రణి. ప్రముఖుల్
పారమతులైన కమలా
నారీమణులెల్ల సభను నడుపుట కతనన్

మహిని రజితరత్న మహోత్సవములతో
ఆంధ్ర మహిళసభ, నిరంతరముగ,
అలరుచుండ గాంతువమ్మ, మాదుర్గమ్మ!
ఆయురర్థ సిద్ధులందుమమ్మ.!

నీవొనరించెడి సత్కృతు
లేవారును జేయఁజాలరది నిజమని' యే
నే వేళలందు. దుర్గా
దేవి దేశముఖివమ్మ. దృఢమతివమ్మా!

నారీసంక్షేమమునకు
భారతమున వెలసి, పేరుఁబడసితివమ్మా!
కారణ కార్యములొకచోఁ
గూరిచినటు. దేశముఖిని గూడితివమ్మా!

ధీమహిత సర్వవిద్యాభి రామవీవు
ఆంధ్ర మహిళాసభా స్థాపకాద్యవీవు.
సకల భారతదేశ సేవికవునీవు
అమ్మ! దుర్గమ్మ! శుభములనందుమమ్మ

శ్రీకన్యాల్

మహారాజశ్రీమాన్, రాష్ట్రపతి

శ్రీరాధాకృష్ణ మహోదయులకు

శుభకృత్ వత్సరముఖమున
ప్రభు పట్టము కట్టి, రాష్ట్రపతి పదవిని ని
న్నభిషేకించిరి— భరత ను
రభి నాడుగున పొంగుచేసె రాధాకృష్ణా!

నీ ముఖ సరస్వతికి
నీ మతి బృహస్పతికి
నీ యోగ భగవతికి
నిత్య జయమంగళము.

నీ రచన మేరువయి
నీ వాణి గీతమయి
విబుధ చక్రము నావ
హించె, రాధాకృష్ణ!

చిద్విభూయిష్ఠమగు
ఈ సృష్టిలో లయ
ప్రళయార్థము లమృత వి
షాలో ? రాధాకృష్ణ!

గానమున లయ నిలిపి,
ప్రళయమును పరమాణు
గర్భమందున దాచె
ప్రకృతి— రాధాకృష్ణ!

పరమట ప్రబుద్ధులా
పరమాణువును కొట్ట
కాళియాహిని లేపి
నారు— రాధాకృష్ణ!

నీవు కృష్ణుడవు ఈ
లోకంబు గోకులము
అభయగాంధవమూద
వలదో— రాధాకృష్ణ!

ఆనందవల్లివయి
అమృతంబు చల్లుమిక
ఆపద్విషాగ్ని ద
గ్ధార— రాధాకృష్ణ!

కర్మమే బ్రహ్మమని
జ్ఞానమే బ్రహ్మమని
నాదు— బ్రహ్మము ప్రేమ
కాదో— రాధాకృష్ణ!

హృదయ దేవత రాధ
జీవేశ్వరుడు కృష్ణు
డనవగీతంబాయె
రాధాకృష్ణ గీత

నీ ధ్యాన ధారణకు
నీ యోగ సాధనకు
శతశరాయుస్స్ఫూర్తి
అగును రాధాకృష్ణ!

అభినవ విద్యారణ్యుడ
వుభయ ప్రజ్ఞానదీప్తమూర్తివి, అర్పిం
తు భవన్మూర్తికి, ఈను
ప్రభాత మంగళ్య మాల— రాధాకృష్ణా!

శ్రీరాయప్రోలు సుబ్బారావు

అంధత్వం

(డాక్టరు గులాంమహమ్మదు వ్యాసం ఆధారంగా)

ఈసారి ప్రపంచ ఆరోగ్యదినోత్సవం నాటి నినాదం ఏమిటంటే 'దృష్టిని కాపాడాలి. అంధత్వాన్ని నివారించాలి' అన్నది.

ప్రపంచంలో మొత్తం 1 కోటి మంది అంధులు ఉన్నారని లెక్క వేయబడింది. వీరిలో ఐదోవంతు, అంటే 20 లక్షలమంది భారతదేశంలో వున్నారు. వీరిలో 8 లక్షలమంది 21 సంవత్సరాలు వయస్సు రాకుండానే గ్రుడ్డివారై పోయారు. వీరిలోయింకా ఎంతో మంది తమ ఐదో ఏటిలోపలనే చూపు కోల్పోయారు. వీరి జీవితం ఎంతో దయనీయమైన సమస్యగా నిలిచింది. ఎంతో బాధ తానుపడడమే కాకుండా, తమ కుటుంబాలకి భారంగా పరిణమిస్తుంటారు.

వీరి జీవితాన్ని పరిశీలించినట్లయితే ఒక విషయం స్పష్టమవుతుంది. సకాలంలో చికిత్సచేస్తే చాలామందిని అంధులు కాకుండాకాపాడే అవకాశమున్నది. తగినవైద్య చికిత్సవలన ఎంతోమందికి తిరిగి దృష్టిలభించవలసి కూడా అవకాశాలు. ఈ రెండు అంశాలు ముఖ్యమైనవి. గ్రుడ్డితనానికి దారితీసేటు వంటి కొన్ని చికిత్స లేనటువంటి వ్యాధులున్నాయన్నమాట నిర్వివాదాంశం.

బెంగాలులో 202 గ్రామాలలో శస్త్రచికిత్సా ప్రయోగాలు చేసిచూడగ, అందులో సగంమందికి తిరిగిదృష్టి వచ్చే అవకాశం వున్నదని, నూటికి 42 మందికి గ్రుడ్డితనంరాకుండానే కాపాడే అవకాశం వున్నదని, మిగిలిన ఎనిమిదిమంది విషయంలో మాత్రమే అంధత్వం నివారించడం దుస్తరమని తేలింది. అయినప్పటికీ, రోజూ ఎంతోమంది వీధులలో ముష్టి ఎత్తుతూను, కుటుంబాలలో అందరిచేతా చీదరింపబడుతూను, తమ రోజులు లెక్కపెట్టుకుంటూ వుండేవాళ్ళు కనిపిస్తుంటారు. ఇది నిజంగా హృదయ విదారకమైనస్థితి. మన జనాభాలో గ్రామాలలో 80 % వుండటంవల్ల వారికి చికిత్సకానీ, పునరావాసం కానీ అందుబాటులోలేవు.

కారణాలు :

అభివృద్ధి గాంచిన దేశాలలో గ్రుడ్డితనం అనేది వృద్ధాప్యంలోను లేక ప్రమాదాలవల్ల ప్రాప్తించేదిగా పరిగణించబడుతోంది. అయితే భారతదేశంలో ఎంతో మందికి గ్రుడ్డితనం కంటివ్రణాలు, మశూచి, పొరను తీసివేయడం, పోషణ తక్కువగావటం, సుఖవ్యాధులు మొదలైన వ్యాధులకారణంగా వస్తోంది. గ్రామాలలో అనారోగ్యకరమైన పరిస్థితులు, నిరక్షరాస్యత, వైద్య సహాయంలేకపోవడం, తిండిలోపం, ప్రమాదాలు, ఆర్థికంగా ఎంతో వెనుకబడి వుండటం... ఈ కారణాలు కూడా దోహదం చేస్తున్నాయి.

బెంగాలురాష్ట్రంలో చేసిన సర్వేవలన మొత్తంఅంధ వ్యాధులలో మూడువంతులు నేత్రవ్రణముల వలన వచ్చినవని తేలింది.

సామాన్యమయిన ఆరోగ్య సూత్రములను పాటించినట్లయితే వ్రణముల వ్యాధిని నివారించవచ్చును. చేతులు పరిశుభ్రంగా వుంచుకోవటం, ఎవ్వరివి వాళ్ళు 'తువ్వాళ్ళు వాడుకోవటం, వ్యాధివున్నవాళ్ళ వస్తువుల్ని మొదలైనవి తుడుచుకోవటానికి విడిగా వాడటం మొదలైనవి అత్యవసరం. కంటికి ఆయింట్మెంట్ పెట్టుకొనే పద్ధతి అందరూ ఒకటే వాడటం, ఒకే చేతితో అందరికీ ఆయింటుమెంటు పెట్టటం కంటివ్యాధికి దోహదం చేస్తాయి, పెద్దలనుంచీ కూడా పిల్లలకు తొందరగా అంటుకుంటుంది యీవ్యాధి, కాబట్టి. పాఠశాలలో పిల్లలకు దీనిగురించి విపులంగా చెప్పాలి. బడిలోని పిల్లలకు తరచుగా ఆరోగ్య పరీక్ష వుండాలి.

ఇదేవిధంగా, మంత్రసానులు, దాయీలు విరివిగా పల్లెలలో నియోగించబడుతుంటే వ్రణముల వ్యాధిని తగ్గించవచ్చును. ప్రాథమికారోగ్య కేంద్రంలో వుండే వైద్యాధికారి అరవై ఐదు వేలమంది ప్రజల ఆరోగ్యానికి బాధ్యుడుగా వుంటాడుకాబట్టి, మనస్ఫూర్తిగా వారికి సేవచేసి గ్రుడ్డితనం నివారించే అవకాశమున్నది. ప్రజలకు గ్రుడ్డితనం నివారించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి అతడు బోధించవచ్చును.

మసూచి :

మనదేశంలో మసూచి అంధత్వానికి ముఖ్యకారణాలలో ఒకటి. టీకాలు తరచుగా వేసేందుకు, చిన్నతనంలో టీకాలు వేసేందుకు తగిన ఏర్పాట్లు మనదేశంలో వున్నాయి. ఐతే, హఠాత్తుగా ఏదో ఒక ప్రదేశంలో మసూచి ప్రారంభమై ముమ్మరంగా వ్యాపిస్తూనే వుండి మూడవ ప్రణాళికా కాలంలో ప్రతి గ్రామానికీ అది. వ్యాధి నివారణకోసం వైద్యసహాయం అందజేయ బ

మందులవల్ల వ్యాధితీవ్రత తగ్గిపోయి, గ్రుడ్డితనంరాక తగ్గిపోతుందని చెప్పవచ్చును.

కంటి పొరతీసి వేయడం :

మనదేశంలో అజ్ఞానం బాగా ప్రబలివున్నది. అందువల్ల కంటివైద్యంచేసే మాటను క్షణాలమీద చెప్పేస్తూమంటూ బయలుదేరిన నాటువైద్యులను నమ్మటం జరుగుతుంది. ఇల్లా చికిత్సపొందిన వారిలో నూటికి తొంబై మందికి కళ్లు వెంటనే పోతాయి. కొందరికి కొద్ది కాలం తరువాత పోతాయి. మూఢనమ్మకాలు కలిగిన అజ్ఞానులైన గ్రామీణులను మంచివైద్యుల పక్కకుపోకుండా చేస్తారు ఈనాటు వైద్యులు, నాటు చేసిన చికిత్స వికటించినట్లయితే, అది రోగియొక్క దురదృష్టమని, విధివ్రాత అని అంటారు. ఈ వైద్యులను పూర్తిగా నిషేధించి వారు తమ వైద్యాలను చేయకుండా చర్యలు తీసుకోవాలి.

నేత్రచికిత్సా శిబిరాలు :

అనేక జిల్లాలలో నిర్వహింపబడుతున్న యీ కేంద్రాలు ప్రజలకు చాలా ఉపయుక్తంగా వుంటున్నాయి. అయినప్పటికీ ఆపరేషను చేసినతరువాత తీసుకోవలసిన శ్రద్ధవహించేటట్లు కూడా చూడాలి. ఈ శిబిరాలద్వారా సామాన్య ఆరోగ్య సూత్రాలను కూడా ప్రచారము చేయవచ్చును. కళ్ళకు హాని కలిగించే నాటు మందులను గురించి, దారేపోయే నాటు వైద్యులచేత చికిత్స పొందడంలోని ప్రమాదాలను గురించి ప్రచారంకూడ చేయవచ్చును. మూడవప్రణాళికా పథకాలలో జిల్లా వైద్యశాలలన్నిటిలో నేత్ర చికిత్సకులను ఏర్పరచడంకూడ వున్నది. వారు వీలైనన్ని ఆరోగ్య కేంద్రాలను సందర్శించి నేత్ర చికిత్స శిబిరాలను నిర్వహించాలి.

మంచి ఆహారం :

గ్రామాల్లోని పిల్లలలో రేచీకటి మొదలైన నేత్ర వ్యాధులు అతి సామాన్యంగా వుంటాయి. పాఠశాలలోని విద్యార్థులకు ఆరోగ్యపరీక్ష జరిపినప్పుడు విటమిను ఏ. డి. లు లోపించడంవల్ల వ్యాధి గ్రస్తులైన వారెందరో కనిపిస్తారు. అంతర్జాతీయ శిశుసమితివారొసగే ఆహారము, మందులు వగైరాలు క్రమంగా వినియోగించినట్లయితే, యీ లోపాన్ని చాలావరకు పూరించవచ్చును. ప్రసవానంతరము తీసికొనవలసిన జాగ్రత్తను గురించి స్త్రీలకు పాఠశాలల ఉపాధ్యాయులకు సామాన్యమైన కంటిజబ్బుల లక్షణాలను గురించి బోధించడం కూడ అత్యవసరం. అందువల్ల కంటిజబ్బులు, గ్రుడ్డితనం కూడ నివారించ వచ్చును.

ప్రమాదాలు :

కర్మాగారాల్లో ప్రమాదాల నరికట్టేందుకు తగినచర్యలు తీసుకోవలసిన బాధ్యత యజమానుల దున్నది. అయినప్పటికీ అక్కడ జరిగే ప్రమాదాలు వుంటూనే వుంటాయి. నేత్రాలకు హానికలిగించే ప్రమాదాలుకూడా జరుగుతూ వస్తుంటాయి. వీని సంపూర్ణంగా అరికట్టవలసిన అవసరం ఎంతైనావుంది. ఇట్టి ప్రమాదాలవలన ఆయా వ్యక్తులు జీవితాంతం బాధపడటమేకాక, యజమానులకు తమ కుటుంబాలకు భారంగా పరిణమిస్తుంది, పారిశ్రామికోత్పత్తికి నష్టం కలిగిస్తాయి, కార్మికుల్లోను, మేస్త్రీల్లోను కూడ తక్షణము జాగ్రత్త అవసరం.

ఆరోగ్యసూత్రముల గురించిన జ్ఞానం :

సామాన్యమైన ఆరోగ్య సూత్రాలను చెప్పివేసి ఊరుకోవడం చాలదు. ప్రజలకు కళ్ళను గురించి, వాటికిగల వ్యాధులను గురించి, తన్నివారణను గురించి బోధించవలసి వున్నది. వారప్పుడే కళ్ళను అశ్రద్ధ చేయడంవలన ప్రమాదాలను తెలుసుకుంటారు. రోగులు, వారి బంధువులుకూడా యీనాడు ఆధునిక వైద్యశాస్త్రము ఎంతగా అభివృద్ధిచెంది తమపాలిటకల్పతరువైనదో గ్రహించాలి. కంటికి స్వల్పమైన ఇబ్బంది తోచగానే వైద్యసహాయం పొందుతారు. నాటువైద్యులు, నాటుమందులువదిలేసి తగినవైద్యంపొందుతారు. మసూచి యొక్క భయంకరత్వం వారికి బోధపరచడంవలన, టైఫాయిడు, కలరా వ్యాధుల తీవ్రతను తెలియజెప్పడం వలనవారు టీకాలు, ఇంజెక్షన్లు తీసుకుంటారు. విటమిను ఏకుగల ప్రాముఖ్యత తగిన పోషణ పదార్థములు గల ఆహారముయొక్క విలువ తెలియచెప్పాలి. తమ కళ్ళను కర్మాగారాల్లో, ఆటల్లో, ఉత్సవాల్లో జరిగే ప్రమాదాల నుండి ఎల్లాగ కాపాడుకోవాలో చెప్పాలి.

మానవదేహంలో కళ్లు అత్యంత ప్రధానేంద్రియాలు. అందువల్ల సాధ్యమైనంతవరకు మనిషికి దృష్టిలోపం వాటిల్లకుండా చూడాలి. చక్కనిదృష్టి అనేది ప్రతిశిశువు యొక్క జన్మహక్కు. అది జీవితానంద హేతువు. పెద్దలు తమ మేధాశక్తిని పెంపొందించుకోవడానికి, సమాజానికి తమ కుటుంబానికి సేవచేసేందుకు అత్యవసరం. వృద్ధులకు తమ చివరిదశలో ప్రశాంతి నివ్వగలిగిందికూడా అదే.

ANDHRA MAHILA SABHA

NURSING HOME & NURSES' TRAINING CENTRE

Statistics for the Month of May 1962.

OUT-PATIENT DEPARTMENT:—

No. of Surgical cases treated		38
,, ,, Medical ,, ,,		618
,, ,, Ante-natal ,, ,,		302
,, ,, Post-natal ,, ,,		70
,, ,, Gyneac ,, ,,		105
,, ,, E.E.N.T. ,, ,,		28
,, ,, Dental ,, ,,		4
Total ,, ,, New Patients		1,165
,, ,, ,, Old ,, ,,		1,499
	Grand Total	2,664

ADMISSION REGISTER:—

No. of Patients admitted for Normal Delivery		120
,, ,, ,, ,, ,, Abnormal	Forceps 11 I.P. Version 1 Manual Removel of placental 1 Breech 1	14
,, ,, Ante-natal cases e False pains Treated		21
,, ,, Ante-natal cases Treated Toxaemia ,,		4
,, ,, Medical ,, ,,		27
,, ,, Post-Natal ,, ,,		5
, ,, Gyneac Cases Treated		36
,, ,, Babies admitted as Lodgers		142
	Grand Total	369

(True Copy)

Sd. Dr. K. R AMBUJA,
Resident Medical Officer

(Sd.) Dr. M. PAVANA BAI,
Medical Superintendent.

ఆంధ్ర మహిళా సభ

మైలాపూర్ - మద్రాసు

మహిళా విద్యాలయము	: హిందీ, కాశీవిశ్వవిద్యాలయముపుఅడ్మిషన్. ఆంధ్రామెట్రిక్. ఇ. ఎస్. ఎల్. సి., పరీక్షలకు శిక్షణ.
పారిశ్రామిక విద్యాలయము	: కుట్టు, ఎంబ్రాయిడరీ, ఊలు అల్లికలు, నూలు వడకుట, చేనేత, అచ్చుకూర్పు, ముద్రణ, బైండింగ్ ఇత్యాది పరిశ్రమలలో గవర్నమెంటు పరీక్షలకు శిక్షణ, బీద విద్యార్థినులకు ఉచితము.
మహిళా మందిరము	: విద్యార్థినులకు వసతి గృహము.
ఆంధ్ర మహిళ	: స్త్రీలలో విద్యా వ్యాప్తికై స్త్రీలచే నడుపబడుచున్న సచిత్ర మాస పత్రిక
నర్సింగ్ హోమ్	: స్త్రీ శిశు సంరక్షణశాల, ప్రసూతిశాల, ఉచిత వైద్యశాల, కుటుంబ నియంత్రణశాఖ, దంత వైద్యశాల—అది యారులో నిర్మించబడినవి. భారత ప్రభుత్వ ఆరోగ్య శాఖవారి విధానాన్ని అనుసరించి, సంక్షిప్త నర్స్ ఎయిడ్—మంత్రసాని పనులలో శిక్షణ యివ్వబడు చున్నది. ఫామిలీ ప్లానింగు వర్కర్సుకు శిక్షణ కూడ యివ్వబడుచున్నది.
ఆర్థోపీడిక్ సెంటర్	: వికలాంగులగు బాలబాలికలకు సంరక్షణ, విద్య యిచ్చే సంక్షేమకేంద్రం.
ముద్రణాలయము	: విద్యార్థినులకు అచ్చుకూర్పు, బైండింగ్, ప్రూఫురీడింగు, మొదలైనవి ఉచితంగా నేర్పబడును. ప్రింటింగు జాబ్ వర్క్సు చేయబడును.
నాగేశ్వర శిశువిహార్	: పిల్లల విద్యావినోద కేంద్రం ప్రాథమిక పాఠశాల నడుపబడుచున్నది.
వనితా బాలవిహార్	: స్త్రీలకు, పిల్లలకు, పార్కు, ఆటస్థలం

ఆంధ్ర మహిళా సభ, హైదరాబాదు

హైదరాబాదు శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలు: (1) రీజనల్ హేండిక్రాఫ్ట్సు, (2) సంక్షిప్త విద్యాప్రణాళిక, (3) చేనేత శిక్షణ- ఉత్పత్తికేంద్రము, (4) పౌర సంక్షేమ కార్యక్రమ పథకము, (5) వసతిగృహము.